# ఆక్వాఫీడ్ ధరలు తగ్గించాల్సిందే-కాకాణి

- ఆక్వా రైతుపై ఫీడ్ ధరల పిడుగు
- ప్రభుత్వం,ఫీడ్ కంపెనీల ముడుపుల ఒప్పందం
- రొయ్యల ధర పతనం.ఫీడ్ ధర భారం.
- అప్పుడా చట్టాన్ని కాలరాసిన కూటమి ప్రభుత్వం.
- ఆక్వా రైతుల కష్టం టీడీపీ దోపిడీ
- మండిపడ్డ మాజీ మంత్రి కాకాణి గోవర్ధన రెడ్డి
- పెంచిన ఫీడ్ ధరలను వెంటనే తగ్గించాలి
- ఫీడ్ కంపెనీలతో అచ్చన్నాయుడు ముడుపుల వ్యవహారం బయటపెట్టాలి
- కాకాణి డిమాండ్



**నెల్లూరు శిఖరజనసాక్షి:** రాష్ట్రంలో ఆక్వా రైతులను నిలువునా దోచుకునేందుకు కూటమి ప్రభుత్వం ఫీడ్ కంపెనీలతో చేతులు కలిపిందని వైఎస్సార్‌సీపీ నెల్లూరు జిల్లా అధ్యక్షుడు,మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి ధ్వజమెత్తారు. బుధవారం నెల్లూరులోని పార్టీ కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ,ఆక్వా ఫీడ్ ధరల పెంపు వెనుక ఉన్న భారీ కుంభకోణాన్ని ఎండ గట్టారు.అప్పడా చట్టాన్ని తుంగలో తొక్కి, ఎన్నడూ లేని విధంగా టన్నుకు రూ10 వేల వరకు ఫీడ్ ధరలు పెంచి రైతు నడ్డి విరుస్తున్నారని ఆయన మండి పడ్డారు.ఒకవైపు రొయ్యల ధరలు పడిపోతుంటే, మరోవైపు ఫీడ్ ధరలు పెంచి ఆక్వా రైతులకష్టాన్ని టీడీపీ నేతల ముడుపుల పాలు చేస్తున్నారని ఆయన తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు.రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి రై తాంగం తీవ్ర సంక్షోభంలో కూరుకు పోయిందని,చంద్రబాబునాయుడికి మొదటి నుంచి రైతులన్నా, వ్యవసాయమన్నా అశ్రద్ధేనని ఆయన ధ్వజమెత్తారు.

**ఫీడ్ కంపెనీలతో ప్రభుత్వం కుమ్మక్కు:**

ఆక్వా ఫీడ్ ధరలను కేజీకి రూ 8 నుంచి రూ10 వరకు (టన్నుకు రూ 8,000-10,000) హఠాత్తుగా పెంచడం వెనుక ప్రభుత్వం,ఫీడ్ కంపెనీల మధ్య ఉన్న చీకటి ఒప్పం దమే కారణం.ఫీడ్ తయారీ దారులు అధిక శాతం తెలుగుదేశం పార్టీకి చెందిన వారు లేదా సానుభూతిపరులే కావడంతో, అందరూ సిండికేట్‌గా ఏర్పడి రైతుల నడ్డి విరుస్తున్నారన్నారు.

**పడిపోతున్న రొయ్యల ధరలు పెరుగుతున్న ఖర్చులు:**

ఒకవైపు ఆక్వాకు సంపంధించి రొయ్యలు ధరలు రోజురోజుకీ పడిపోతున్నాయని రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు.రొయ్యలు రేట్లు వంద కౌంట్ ఏప్రిల్ వరకు రూ270 కాగా.ఆ తర్వాత మే నుంచి రూ 10తగ్గి రూ 260 తగ్గిపోగా ఇవాళ రూ255 చెబుతున్నారు.అంటే ఒకవైపు ఆక్వా ఫీడ్ ధరలు కేజీకి రూ 8నుంచి రూ 10 రేటు పెరిగితే. రొయ్యలు ధరలు మాత్రం ఈ ఒక్క నెలలోనే రూ 15 తగ్గిపోయిన పరి స్థితి చూస్తున్నామని తెలిపారు.ఒకవైపు రొయ్యలు ధరలు తగ్గి పోయి రైతులు నష్టపోతుంటే మీరు మరోవైపు ఆక్వా ఫీడ్ ధరలు పెంచి రైతులను రోజురోజుకూ దోచుకుంటున్నారని మండి మండిపడ్డారు.ఫీడ్ కంపెనీలు ప్రభుత్వంతో ఒప్పందం చేసుకుని.మేం ఫీడ్ ధరలు పెంచుకుంటాం. వచ్చిన ఆదాయాన్ని ప్రతి నెలా మీకింత, మాకింత అని పంచుకుంటాం అన్న అవగాహనకు రావడంతోనే విచ్చలవిడిగా ఎవరినీ లెక్క చేయకుండా,ప్రభుత్వం ఉందన్న ఆలోచన కూడా చేయకుండా ఫీడ్ కంపెనీలు రేట్లు పెంచాయిని తెలిపారు. ధరలు పెంచినా ప్రభుత్వం వాటిని కనీసం అడ్డుకునే ప్రయత్నం కూడా చేయడం లేదు. కూటమి ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి ఫీడ్ ధరలు ఎప్పటికప్పుడు పెరుగుతూనే ఉన్నాయని తెలియజేశారు. ఫిబ్రవరిలో ఫీడ్ ధర కేజీకి రూ 4పెంచారని, మూడు మాసాలు తిరగ్గకుండానే మరలా ఫీడ్ ధర కేజీకి రూ 8 నుంచి రూ10 పెరిగితే. మరోవైపు రొయ్యలు ధరలు తగ్గిపోతుంటే ఆక్వా మీద ఆధారపడి బ్రతికే రైతు పరిస్థితి ఎలా ఉంటుందో అర్థం చేసు కోవచ్చునని వారు తీవ్ర ఆవేదన చెందుతున్నారు.

**అప్పడా చట్టం ఉల్లంఘన:**

కాబట్టి మేము ప్రభుత్వాన్ని ఒకే విషయం సూటిగా ప్రశ్నిస్తున్నాం.ఆక్వా రైతులకు సంబంధించి ఫీడ్ సిండికేట్ నుంచి అచ్చంన్నా యుడికి ఎంత ముడుపులు ముట్టాయన్నది తేలాల్సిఉందన్నారు.లేదంటే ఆక్వా ఫీడ్ రేటు పెం చిన కంపెనీల మీద సమీక్షలు, సమావేశాలు అంటూ కాల యాపన చేయ కుండా... చట్ట విరుద్ధంగా రేట్లు పెంచిన వారి పై తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాడ్ చేశారు.ఇది కేవలం కంపెనీలు తీసుకున్న నిర్ణయం కాదు.నెలవారీ మామూళ్లకు అలవాటుపడ్డ ప్రభుత్వంలోని వ్యక్తులు ఫీడ్ కంపెనీలతో కుమ్మక్కై ఈ నిర్ణయం తీసుకున్నారని ఆరోపించారు. ప్రభుత్వ అండదండలు,సహకారంతో తయారీ దారులు ధరలు పెంచారని చెప్పారు.

**చంద్రబాబు హామీలదగా:**

2024 ఎన్నికలకు ముందు ఆక్వా జోన్,నాన్-ఆక్వా జోన్ అనే తేడా లేకుండా,విస్తీర్ణంతో సంబంధం లేకుండా అందరికీ యూనిట్ రూ1.50 కే విద్యుత్ ఇస్తామని హామీ ఇచ్చి చంద్రబాబు మాట తప్పారన్నారు. రెండేళ్లు గడుస్తున్నా ఆ హామీ నెరవేర్చకపోగా,ఇప్పుడు ఫీడ్ ధరల పెంపుతో రైతులకు పిడుగు పా టు కలిగించారు. ఈ సందర్భ ంగా ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నిస్తున్నాం. అసలు రాష్ట్రంలో అప్సడా చట్టం అమల్లో ఉందా? లేదా? ఆ చట్టం ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం అను మతి లేకుండా ఆక్వా ఫీడ్ కం పెనీలు సిండికేట్‌గా ఏర్పడి వాళ్ల ఇష్టప్రకారం రేట్లు పెంచి, ఇన్ వాయిస్‌లు రెయిజ్ చేసే పంపించే అధికారం వాళ్లకు ఎవరిచ్చారని ప్రశ్నించారు. కాబట్టి కచ్చితంగా ప్రభుత్వ ప్రోత్సాహంతోనే ఈ రేటు పెంచాలన్న నిర్ణయానికి శ్రీకారం చుట్టారని రైతులు బహి రంగంగా తమ బాధను వెల్లడిస్తున్నారు.చంద్రబాబు ఏనాడు రైతులను ఆదుకునే పనిచేయలేదన్న విషయం ఆక్వా రైతుల ద్వారా మరోసారి రుజువైందన్నారు.

**జగన్ హయాంలో రైతు పక్షపాత పాలన:**

వైయస్.జగన్ హయాంలో మూడు సార్లు ఫీడ్ కంపెనీలు ధరలు పెంచాలని చూస్తే, ఆయన అధికారులను, మంత్రులను అప్రమత్తం చేసి ధరలు పెరగకుండా రైతుల పక్షాన నిలబడ్డారని తెలిపారు. కానీ కూటమి పాలనలో ముడి సరుకులపై దిగు మతి సుంకాలు 30శాతం నుంచి 15శాతంకి తగ్గినా,ఆ ప్ర యోజనాన్ని రైతులకు చేరనీయ కుండా కంపెనీలు ముడుపుల రూపంలో ప్రభుత్వంలోని వ్యక్తులకు ఇస్తున్నాయని తెలిపారు.

**టీడీపీ కార్యాలయానికి ఆక్వా ముడుపులు:**

ఆక్వా రైతుల కష్టం మొత్తం ఇప్పుడు టీడీపీ కేంద్ర కార్యాలయానికి ముడుపుల రూపంలో చేరుతోందని కాకాణి ఆరోపణలు చేశారు.దళారులు, ట్రేడర్ల కంటే ఇప్పుడు ప్రభుత్వమే పెద్ద దళారీగా మారి దోపిడీ చేస్తోందన్నారు. అందుకే రైతులు రోడ్డెక్కి ఫీడ్ బస్తాలను తగు లబెట్టి నిరసన తెలుపుతున్నారు.ఈ నేపథ్యంలో పెంచిన ఆక్వా ఫీడ్ ధరలను, తక్షణమే రద్దు చేయాలి.అప్సడా చట్టాన్ని అతిక్రమించి ఏకపక్షంగా రేట్లు పెంచిన కంపెనీలపై కఠిన చర్యలు తీసుకోవాలని స్టేక్ హోల్డర్లతో తక్షణమే సమావేశం ఏర్పాటు చేసి న్యాయం చేయాలని, ఫీడ్ సిండికేట్ నుంచి మంత్రి అచ్చం నాయుడికి ఎంత ముడుపులు ముట్టాయో తేల్చాలన్నారు.తక్షణమే ప్రభుత్వం స్పందించి ధరలు తగ్గించకపోతే ఆక్వా రైతుల తరపున వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆందోళనలను మరింత ఉధృతం చేస్తుందని కాకాణి గోవర్ధన్ రెడ్డి హెచ్చరించారు.

## బస్సు ప్రమాద బాధితులకు చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే



**వలేటివారిపాలెం శిఖరజినసాక్షి:** ఈ ఏడాది మార్చి 26వ తేదీన మార్కాపురం సమీపంలోని రాయవరం వద్ద జరిగిన బస్సు ప్రమాదంలో వలేటివారిపాలెం మండలం అంకభూపాలపురం గ్రామానికి చెందిన ఒక మహిళ చనిపోగా,ఇద్దరు గాయ పడ్డారు.ఈ ఘటనపై వెంటనే స్పందించిన ముఖ్యమంత్రి చంద్ర బాబునాయుడు బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం ప్రకటించారు.ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు బుధవారంఅంకభూపాలపురం వెళ్లి, బాధిత కుటుంబాలను పరామర్శించారు. ప్రభుత్వం పంపించిన చెక్కులను వారికి అందించారు. బస్సు ప్రమాదంలో మృతి చెందిన బండారు పద్మ కుటుంబానికి 5 లక్షలు మంజూరు కాగా,ఆమె తల్లి అనంతమ్మకు ఎమ్మెల్యే చెక్కు అందిం చారు.పద్మ పిల్లలు ఇద్దరినీ ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్ స్కూల్‌లో చదివిస్తామనిహామీ ఇచ్చారు.తీవ్రంగా గాయపడ్డ బత్తుల మణెమ్మను పరామర్శించిన ఎమ్మెల్యే,ఆమె ఆరోగ్య పరిస్థితి గురించి తెలుసుకున్నారు.రూ 2లక్షల చెక్కును ఆమె భర్త వెంకటయ్యకు అందించారు. ఒంగోలు రిమ్స్ ఆర్ఎంతో మాట్లాడి, మణెమ్మకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు.మరో బాధిత చిన్నారి బత్తుల రోహన్‌ను ఎమ్మెల్యే నాగేశ్వరరావు పరామర్శించారు.బాలుడి తల్లి శ్రీలక్ష్మికి 2లక్షల ఆర్థిక సహాయాన్ని చెక్కు రూపంలో అందించారు. రోహన్ చదువుకు అన్నివిధాలా సహాయం అందిస్తామని ఎమ్మెల్యే తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బస్సు ప్రమాదం జరిగిన వెంటనే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి, బాధిత కుటుంబాలకు మెరుగైన వైద్య సేవలు అందించిందని గుర్తుచేశారు.తాను కూడా ఆసుపత్రులకు వెళ్లి బాధితులను పరామర్శించానన్నారు.కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన ఆర్థిక సహాయాలు కూడా త్వరలోనే బాధితులకు అందజేస్తామని ఎమ్మెల్యే నాగేశ్వరరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షులు మాదాల లక్ష్మీనరసింహం, పార్టీ నాయకులు పెగడశ్రీను,మోహన్,బండారు సోమరాజు,మాల్యాద్రి, పంది లక్ష్మీనారాయణ,సిరిగిరికొండారెడ్డి,నరసింహం, వలేటిమధు తదితరులు పాల్గొన్నారు.



## తెలుగుదేశం కార్యాలయంలో విజయోత్సవ వేడుకలు





**కందుకూరు శిఖరజినసాక్షి:** గత అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ సరిగ్గా రెండేళ్ల క్రితం ఇదే రోజున (13-05-24) జరిగింది.ఆ ఎన్నికల్లో మహాకూటమికి, ఇంటూరి నాగేశ్వరరావుకి ఘన విజయాన్ని అందించిన సందర్భాన్ని గుర్తు చేసుకుంటూ నియోజకవర్గ తెలుగు మహిళా కమిటీ ఆధ్వర్యంలో టిడిపి కార్యాలయంలో బుధవారం కేక్ కటింగ్ నిర్వహించారు.స్థానిక శాసన సభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు కేక్‌కట్ చేసి మహిళా నేతలకు తినిపించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగేశ్వరరావు మాట్లాడుతూ రాక్షస పాలనకు ముగింపు పలికేందుకు,అన్ని వర్గాల ప్రజలు ఓటుతో కూటమి ప్రభుత్వానికి అధికారాన్ని కట్టబెట్టారని అన్నారు.ముఖ్యంగా మహిళలు కష్టపడి ప్రచారంలో పాల్గొనటమే కాకుండా, ఇంటింటికి తిరిగి వైసీపీ ప్రభుత్వ వైఫల్యాలను,కూటమి హామీలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లారని ఎమ్మెల్యే గుర్తు చేసుకున్నారు.తన గెలుపులో మహిళల పాత్ర కీలకమని,వారి సేవలను ఎప్పటికీ మరిచి పోనని నాగేశ్వరరావు చెప్పారు.ఈ రెండేళ్లలో నియోజకవర్గంలో పెద్దఎత్తున అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేపట్టే అవకాశం తనకు కలిగిందన్నారు. నియోజకవర్గ తెలుగు మహిళా అధ్యక్షురాలు కల్లూరిశైలజ,కందుకూరు మండల తెలుగు మహిళ అధ్యక్షురాలు మన్నం శైలజ, అల్లంసుమతి, కుమారి,అశ్విని,ఎస్తేరమ్మ,రాధాకుమారి,భవనాసిశిరీష,రజిని,తటవర్తి బేబీజానమ్మ,కాకుమాని శ్రీవల్లి,కోట సువర్ణ, జయ,దేవి,గీత,కామాక్షి,పద్మ,చాన్,షమీం,శివకుమారి,సుప్రియ, పార్వతి,ప్రభావతి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే నాగేశ్వరరావుకు ధన్యవాదాలు తెలిపిన ఎస్సీ నేతలు

**కందుకూరు శిఖరజినసాక్షి:** తెలుగుదేశం పార్టీ కందుకూరు మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా కాకి బంగారక్కపాలెం గ్రామానికి చెందిన మెండా లెనిన్ ఇటీవలనియమితులయ్యారు.ఈ సందర్భంగా లెనిన్ తోపాటు,నియోజకవర్గంలోని పలువురు ఎస్సీ నాయకులు బుధవారం ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుని కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. మండలంలో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని,ప్రభుత్వ పథకాలపై ప్రచారం నిర్వహించాలని లెనిన్‌కు ఎమ్మెల్యే సూచించారు.తనపై నమ్మకంతో పదవి కేటాయించినందుకు లెనిన్ కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యేని ఘనంగా సత్కరించి వెంకటేశ్వర స్వామి చిత్రపటాన్ని అందించారు.ఈ కార్యక్రమంలో నెల్లూరు పార్లమెంట్ అధికార ప్రతినిధి చదలవాడ కొండయ్య,నియోజకవర్గ ఎస్సీసెల్ అధ్యక్షుడు పూరిమిట్ల మాల్యాద్రి,మాజీ అధ్యక్షుడు రాయపాటి శ్రీను, పట్టణ ఎస్సీసెల్ అధ్యక్షుడు పులినాగరాజు,పార్టీ నాయకులు లింగాబత్తిన మాల్యాద్రి, సుదర్శిశ్యామ్, సాధువేణు,బద్దిపూడి శిఖామణి,బండ్లమూడి రామయ్య,ఆంద్రా వెంకటేశ్వర్లు, కసుకుర్తి నవరత్నం,ముక్కు శ్రీను,మల్లికార్జున,గడ్డం నవీన్,అంజిబాబు,జల్లి ప్రతాప్,శివ,తలారి బ్రహ్మయ్య,వసంతరావు,కోటయ్య,కొండలరావు, మెండా వెంకటేశ్వర్లు,రామారావు, మహారాజు,దిలీప్‌రాహుల్, వంశీ పాల్గొన్నారు.



Printed by HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL),PRAKASAM/ ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Published by YARAMALA NAGABHUSHANAM, Dr.No.1-9-1, BADEVARIPALEM, VALETIVARI PALEM MANDAL, PRAKASAM, ANDHRAPRADESH - PIN. 523113. RNI : APTEL/26/A1736, E-mail :yaramala786@gmail.com